క్లుప్తంగా

నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

నిడమనూరు : మండల కేంద్రంలో ఆదివారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జంగాల కృష్ణయ్య శనివారం తెలిపారు. ఈ సదస్సులో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి రైతుల సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. సదస్సుకు ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి రానున్నట్లు ఆయన తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిపాక శివరాజు, గాదె మధుసూదన్‌రెడ్డి, బొమ్మకంటి గణేష్, దొలం మహేష్ మాజీ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగిపోయి కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని భాస్కర్‌రావు అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలంలోని బి.అన్నారం గ్రామంలో అర్హులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని శనివారం బీఆర్‌ఎస్ యూత్ నాయకులు కాతోజు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అనేక మంది నిరుపేదలున్నారని, అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రచార కార్యదర్శి సింగం సత్యనారాయణ, ఉమారెడ్డి, చంద్రమౌళి, పగడాల నాగరాజు, ఈశ్వరయ్య తదితరులున్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ సత్యం, కాంగ్రెస్ నాయకులు

నిడమనూరు : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు, రైతు కూలీలకు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం స్వంతంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవి తీవ్రత నేపథ్యంలో రైతులు, రైతు కూలీలు, హమాలీలు వడదెబ్బకు గురికాకుండా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు నర్సింగ్ విజయ్‌కుమార్, వున్నం చినవీరయ్య, మోసాల శ్రీను, ఇసాక్, వున్నం శ్రీనివాసరావు, బోడ్డు లింగయ్య తదితరులు ఉన్నారు.

జనజాతర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండలో ఈ నెల 28న జరిగే జన జాతర సభ పోస్టర్లను శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరశురాములు, జిల్లా ఉపాధ్యక్షుడు కొడిరెక్క మల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహనీయుల ఆశయ సాధనకు నల్లగొండలో పూలే, అంబేద్కర్ జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, సామాజిక కార్యకర్తలు డాక్టర్ జాడీ రాజు, డాక్టర్ మునీర్, వెంకటప్పయ్య, ఎస్‌ఐ కృష్ణ, దేవయ్య, వెంకటయ్య, నాగరాజు తదితరులున్నారు.

నేత్రదానం చేసి ప్రాణదాతలు కావాలి

మిర్యాలగూడ అర్బన్ : ప్రతిఒక్కరూ నేత్రదానం చేసి మరికొందరికి ప్రాణదాతలు కావాలని డైమండ్ నేత్ర బ్యాంక్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన జిల్లా రంగయ్య(74) బ్రేన్ ఇన్‌ఫెక్షన్‌తో, ఓరుగంటి మంగయ్య (84) సహజ మరణం పొందడంతో వారిద్దరి కుటుంబ సభ్యులతో మాట్లాడి శనివారం వారి నేత్రాల కార్నియాలను సేకరించారు.

అంధకారంలో నిఘా వ్యవస్థ

- అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు
- నిర్వహణ మరిచిన అధికారులు

అడవిదేవులపల్లి : శాంతి భద్రతల దృష్ట్యా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటి ఏర్పాటులో చూపిన ఉత్సాహం నిర్వహణలో చూపకపోవడంతో అవి ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. దీంతో మండల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోనే అత్యంత సమస్యాత్మక గ్రామమైన అడవిదేవులపల్లిలో ముందు చూపుతో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలు ఎందుకు పనికి రాకుండా పోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. మండల కేంద్రంలో 2016లో స్థానికుల నుంచి విరాళాలు సేకరించి ఏడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిలో ప్రస్తుతం మూడు మాత్రమే ఉన్నాయి. ఏర్పాటు చేసిన సమయంలో ఆరు నెలలు మాత్రమే పనిచేశాయి. అనంతరం వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి. 2020–22 సంవత్సరంలో అప్పటి ఎస్‌ఐ వీరశేఖర్ వ్యాపారుల నుంచి రూ.80వేల సేకరించి 11కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ కెమెరాలు పనిచేయకపోవడంతో నిఘా వ్యవస్థ అంధకారంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం అనేక మంది కొత్త వ్యక్తులు, వ్యాపారులు వస్తుంటారు. సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకువస్తే నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు.



అడవిదేవులపల్లి మండల కేంద్రంలో పనిచేయని సీసీ కెమెరాలు

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం..

నేరాల నియంత్రణ, పరిష్కారంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. దొంగతనాలు, చోరీలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, ప్రమాదాలు ఇతరత్రా నేరాల అదుపుతో పాటు ఘటన జరిగిన తీరును గమనించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నాయి. దీంతో సమస్యాత్మక గ్రామమైన అడవిదేవులపల్లిలో సీసీ కెమెరాల ఆవశ్యకతను గుర్తించిన పోలీసులు ఉమ్మడి మండలంగా ఉన్నప్పుడే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే పోలీస్ సిబ్బంది సీసీ కెమెరాల ఏర్పాటు అనంతరం పట్టించుకోకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వాటిని తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



మండల కేంద్రంలో ఉన్న సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలి. వాటి వలన ప్రధాన కూడళ్లలో జరిగే పలు విషయాలపై పూర్తి స్థాయిలో పట్టు ఉంటుంది. దొంగతనాలు, కొత్త వ్యక్తుల కదలికలు పూర్తిస్థాయిలో తెలుసుకోవడానికి వీలుంటుంది. పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని వినియోగంలోకి తీసుకురావాలి. ఇవి పని చేస్తే వ్యాపారాలు భయం లేకుండా నిర్వహించుకోవచ్చు, దొంగతనాలు సైతం జరగవు, అక్రమ వ్యాపారులు సైతం నిలువరించబడతాయి.

– పోలు ప్రదీప్, అడవిదేవులపల్లి

మరమ్మతులు చేపడతాం



మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో మరమ్మతులకు గురైన సీసీ కెమె రాలను గుర్తించి వినియోగంలోకి తీసుకువస్తాం. అదే విధంగా దేవస్థానాలకు సంబంధించిన కెమెరాలను అదనంగా ప్రధాన కూడళ్లలో ఏర్పా టు చేశాం. మండల కేంద్రంలోనే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకువస్తాం.

– శేఖర్, ఎస్‌ఐ అడవిదేవులపల్లి

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం



పెద్దఅడిశర్లపల్లి : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దఅడిశర్లపల్లి : ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం గుడిపల్లి, పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయాలలో భూ భారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ధరణి పోర్టల్‌లో రికార్డులను సవరించే అవకాశం లేదని, భూ భారతిలో రికార్డులను సైతం సవరణ చేసుకోవచ్చన్నారు. భూములపై జరిగిన లావాదేవీలను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న సంబంధిత గ్రామపంచాయతీలో నోటీస్ బోర్డులో అందరికి తెలిసేలా ప్రచురించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు ఇన్‌చార్జ్ కలెక్టర్ నారాయణ, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వర్‌రావు, తహసీల్దార్‌లు శ్రీనివాస్‌రావు, మధుహాసిని, ఎంపీడీఓ చంద్రమౌళి, రైతులు తదితరులున్నారు.



గుర్రంపోడు : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి వినతిపత్రాలు అందిస్తున్న బాధితులు

‘భూ భారతి’ సదస్సులో వినతుల వెల్లువ

గుర్రంపోడు : మండల కేంద్రంలో శనివారం జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే, కలెక్టర్లకు పలువురు బాధితులు భూ సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని వినతిపత్రాలు అందజేశారు. గతంలో తహసీల్దార్ కార్యాలయాల్లో ఆపరేటర్ల తప్పిదాలతో, డిజిటల్ సిగ్నేచర్‌లు చేయకపోవడం వల్ల ఇలా ఏర్పడిన సమస్యలకు ప్రస్తుత చట్టంతో ఒక్క పైసా తీసుకోకుండా రెవెన్యూ యంత్రాగం పరిష్కరిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా అందించాలని, రుణమాఫీ అర్హులందరికీ చేయాలని సీపీఎం నాయకులు అధికారుల దృష్టికి తెచ్చారు. వినతిపత్రాలు ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మండలంలో 41మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫరీదుద్దీన్, ఆర్‌ఐ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : వరంగల్‌లో నేడు నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరానున్నట్లు తెలిపారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని అన్నారు. నియోజకవర్గంలోని దామరచర్లలో దేశానికి తలమానికమైన 4వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని అన్నారు. రజతోత్సవ సభకు నియోజకవర్గం భారీగా తరలివెళ్లనున్నట్లు తెలిపారు.

వరంగల్ సభకు భారీగా తరలిరావాలి : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : వరంగల్‌లో నేడు నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ బీఆర్‌ఎస్ ముఖ్యనేతలతో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ శ్రేణులు కదలాలన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్, అధికార ప్రతినిధి సురభి రాంబాబు, మహిళా అధ్యక్షురాలు గడ్డం రమణ, గడ్డం కల్యాణి, యూత్ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

మొక్కుబడిగా సామాజిక తనిఖీ ప్రజావేదిక



ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక మొక్కుబడిగా నిర్వహించారు. గ్రామాల్లో కనీస సమాచారం లేకుండా గ్రామసభలు నిర్వహించారంటూ శనివారం పెద్దఅడిశర్లపల్లి గ్రామస్తులు ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 1– 2024 నుంచి మార్చి 31– 2025 ఆర్థిక సంవత్సరానికి రూ.8కోట్లు 20లక్షలతో చేపట్టిన పనులపై సిబ్బంది గ్రామాలకు వెళ్లి తనిఖీలు చేపట్టారు. పలు గ్రామాల్లో చేపట్టిన పనుల కొలతలలో తేడాలు, మస్టర్‌లో తేడాలు ఉన్నట్లు గుర్తించి, రూ.3లక్షల 85వేలు రికవరీకి ఆదేశించి రూ.7వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ అడిషనల్ పీడీ నవీన్‌కుమార్ మాట్లాడారు. ఉపాధి పనుల్లో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో హరితహారం ద్వారా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ జిల్లా అధికారి శర్మ, అంబుడ్స్‌మెన్ ఫెూరి, క్లస్టర్ ఏపీడీ యామిని, ఎస్‌ఆర్‌పీలు భద్రు నాయక్, సుశీల, ఎంపీడీఓ చంద్రమౌళి, ఏపీఓ శ్రీనివాస్, సాంకేతిక సహాయకులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సజ్జల నాగిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు బంటు సైదులు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ వన్‌టౌన్ అధ్యక్షుడు బంటు గిరి అధ్యక్షతన సంస్థాగత కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల వరకు పార్టీని బలోపేతం చేయడంతో పాటు బూత్ కమిటీలను పూర్తి స్థాయిలో వర్కింగ్‌లోకి తీసుకురావాలన్నారు. పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సమావేశంలో పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి, నాయకులు మూల రాజీరెడ్డి, అశోక్, బొట్టు సోములు, కొండల్, సైదులు, రవిబాబు, జానాబాయి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007–2008లో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు శనివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పల్లా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు దామెర మురళి, వనం చంద్రమౌళి, జల్దా జయరాములు, వెంకటేశ్వర్లు, బాల్‌రెడ్డి, వెంకట్, నారాయణ, చంద్రయ్య, రేపాల శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు నర్సింహ, సైదులు, నారాయణమ్మ, రేఖ, ఆంజనేయులు, వెంకటేష్, ఇసాక్, రామకృష్ణ, మహేష్, సాలయ్య, మమత పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన ఎదురు రామంజి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శనివారం డిండి యువత చేయూత వారి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బొల్లె శైలేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఏటి కృష్ణ, చింతపల్లి నరేష్, గౌస్, గోవర్ధన్, అంజి పాల్గొన్నారు.

దేశంలో ఉగ్రవాదులు లేకుండా ఏరివేయాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దేశంలో ఉగ్రవాదులు లేకుండా ఇండియన్ ఆర్మీ ఏరివేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని నిరసిస్తూ శనివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఉగ్రవాద దాడిని నిరసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా కులాల, మతాల సంఘాల వారు, రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని మిర్యాలగూడ నుంచి ఉగ్రవాద మూకలకు హెచ్చరికలు పంపామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్, రైస్ మిల్లర్స్, ఆయా కులసంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు

మిర్యాలగూడ టౌన్ : కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు బహుజనుల ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శనివారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామరచర్ల మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్ మాట్లాడారు. దేశంలో ఏ రూపంలో ఉన్న సరే ఉగ్రవాదులను తుదముట్టించాలని అన్నారు. అనంతరం పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, ఉపాధ్యాయులు మాలి సైదులు, అంబటి వీరనారాయణ, స్కైలాబ్‌నాయక్, అంబటి శ్రీను, కపూర్‌నాయక్, శ్రీనివాస్‌నాయుడు, శ్రీనివాస్, పంతులునాయక్, మనోహర్ తదితరులున్నారు.



మిర్యాలగూడ : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, ఆయా సంఘాల నాయకులు, ప్రజలు

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ వాసవీ క్లబ్ ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కర్‌రావు, డిస్ట్రిక్ ఇన్‌చార్జ్ సామా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పుల విద్యాసాగర్, సతీష్, లకుమారపు రమేష్, గట్టు వెంకటేశ్వర్లు, పాంపాటి రామలింగయ్య, గట్టు వెంకటేశ్వర్లు, పరమేశ్వర్, సోమ దిలీప్, వెంకటేశ్వర్లు, హర్షిణి, జగదీష్, ఆంజనేయులు, రమేష్, ప్రవీణ్, శివ, వనిత, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నివాళులు

ఆలయాల కమిటీ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి

అడవిదేవులపల్లి : ఆలయాల నూతన కమిటీల ఏర్పాటు కోసం గ్రామస్తులు దరఖాస్తులు చేసుకోవాలని ఆలయాల ఈఓ మృత్యుంజయశాస్త్రీ శనివారం కోరారు. అడవిదేవులపల్లి మండలంలోని ముదిమాణిక్యం, అడవిదేవులపల్లి గ్రామాల్లో గల శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీచెన్నకేశవస్వామి ఆలయాల పాలక మండలి కోసర దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ దేవదాయశాఖ నల్లగొండ పేరున 20రోజుల్లో దరఖాస్తులు అందజేయాలన్నారు. అక్కడ పరిశీలన అనంతరం డిప్యూటీ కమిషనర్ దేవాదాయ శాఖ బొగ్గులకుంట, తార్నాక అడ్రస్‌కు పంపిస్తారని అన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం రెండు ఆలయాల కమిటీలు నియమించనున్నట్లు తెలిపారు.

మైక్రో ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ప్రమాదం

పెద్దవూర : మైక్రో ప్లాస్టిక్‌తో ఆరోగ్య సమస్యలతో పాటు పర్యావరణానికి తీవ్రమైన ప్రమాదాలు తలెత్తుతాయని ఎస్‌ఐ పి.వీరబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై హాలియాకు చెందిన టైం స్కూల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వాటర్‌బాటిళ్ల వాడకం, ప్లాస్టిక్ కంటైనర్‌లలో ఆహారం వేడి చేయడం, టీ బ్యాగ్స్ వాడకంతో మైక్రోప్లాస్టిక్ ప్రవేశానికి కారణమవుతాయని అన్నారు. ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా గాజు లేదా మెటల్ బాటిళ్లు, ప్లాస్టిక్ టీ బ్యాగ్‌లకు బదులుగా లూజ్ లీఫ్ టీని వాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలపై నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి, మంద నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వర్కాల శ్రీధర్‌రెడ్డి, గోవింద రెడ్డి, రమేష్‌రెడ్డి, మల్లేశ్వరి, సుజిత, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ వీరబాబు

మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి హాలియాలోని బాలాజీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజిస్టర్లు, ధాన్యం కొనుగోళ్లు, సేకరించిన ధాన్యం, మిల్లులకు కేటాయించిన ధాన్యం దిగుమతులను పరిశీలించారు. తాలు, తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు కల్పించవద్దని ఆమె మిలర్లను ఆదేశించారు. ఆమె వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హరీష్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, చిట్టిపోలు కరుణాసాగర్, కొత్త ప్రసాద్ తదితరులు ఉన్నారు.



బాలాజీ రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



అడవిదేవులపల్లి : కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలిస్తున్న పీడీ శేఖర్‌రెడ్డి

అడవిదేవులపల్లి : ఐకేపీ కేంద్రాలలో వీలైనంత ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి వై.శేఖర్‌రెడ్డి ఐకేపీ కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. శనివారం మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కేంద్రానికి రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఐకేపీ కేంద్రంలో కొనుగోలు చేసి నిల్వ ఉన్న 750బస్తాలను వెంటనే లారీల ద్వారా సంబంధిత మిల్లుకు తరలించాలని అన్నారు. నాణ్యతను పరిశీలించిన తర్వాతనే కాంటాలు వేయించాలన్నారు. లారీలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రంలో తప్పనిసరిగా మంచినీటి సౌకర్యంతో పాటు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరతో పాటు బోనస్‌ను పొందాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ రమేష్, ఏపీఓ శేషయ్య, సీసీ విజయ్‌కుమారి, ఏపీఓ సూర్యనాయక్, ఏఈఓ లావణ్య, వీఓ తదితరులున్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

చందంపేట : రానున్న మూడు రోజుల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో గుంటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సాధ్యమైనంత వరకు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ ఉమేరా, సెంటర్ ఇన్‌చార్జ్ పృథ్వీరాజ్ ఉన్నారు.

మే డేను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రెసిడెంట్ అంబటి సోమన్న అన్నారు. శనివారం పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మే డే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నూకపంగు నాగయ్య, పెరిక వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చాంద్‌పాషా, పోలగాని వెంకటేష్‌గౌడ్, రాములు, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను జయప్రదం చేయాలని సీపీఎం మండల కన్వీనర్ వినోద్ నాయక్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో మధ్యాహ్న భోజనం, మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో దయానంద్, రాములయ్య, గోవిందరాజు, కార్మికులు పాల్గొన్నారు.